3

# మంగళవారము

## మత్తయి 21:18-25:46; మార్కు 11:20-13:37; లూకా 20; 21; యోహాను 12:20-50

*"వారు మాటలలో ఆయనను చిక్కుపరచవలెనని, పరిసయ్యులను హేరోదీయులను కొందరిని ఆయన యొద్దకు పంపిరి" (మార్కు 12:13).*

లేఖనములయందు లిఖించబడిన దినములన్నింటిలో, క్రీస్తు జీవితములో ఈ మంగళవారము తీరికలేని దినము. ఆయన దేవుని ఆలయమును శుద్ధిచేసినప్పుడు, యూదా నాయకుల ఆదాయమును దెబ్బ తీసాడు. దీనిని వారు గమనించారు. దేవాలయమును యూదుల నాయకులు "దొంగల గుహగా" తయారు చేసారు.

వారు యేసుపై కోపపడి మరియు, "నీవు ఎక్కడనుండి అధికారము పొందావు?"; "నీవు ఎవరవు?"; "నీవు ఎవరనుకొంటున్నావు?" అని అడిగారు. ఈ గలిలయుని త్వరగా పట్టణము విడిచిపెట్టునట్లు చేయాలని ఆలోచించారు. "దేవుడు" అని వారికి సమాధానము చెప్పినట్టయితే, వారు ఆయనను దూషించుతారు, గనుక ఆయన ఓడిపోవును. "మానవుడు" అని వారితో సమాధానము చెప్పినప్పటికీ ఆయన ఓడిపోవును, ఏలయనగా ఆయన చేసిన కార్యములను చేయుటకు ఆయనకు అధికారములేదని చెప్పుదురు. ఎలాగైతేనేమి, యేసు చుట్టు ఉన్న పరిస్థితిని మార్చివేయనట్టుగా, "యోహాను ఎక్కడనుండి అధికారం పొందాడు?" అని వారిని అడిగాడు. యేసు నిప్పుని నిప్పుతోనే ఎదుర్కొన్నాడు. ఆయనకు బదులిచ్చుటకు వారు తిరస్కరించారు, కనుకనే యేసు కూడ వారికి బదులివ్వలేదు! (మత్తయి 21:23-27; మార్కు 11:27-33; లూకా 20:1-8 చూడు.) యూదుల నాయకులు యేసును అర్థరహితం చేయుటకు వారు: "నీవు ఎక్కడ పాఠశాలకు వెళ్ళావు? నీవు ఒక యాజకుడవు కావు, అభిషేకించబడిన ఒక బోధకుడవూ కావు, లేక యెరూషలేము పాఠశాలలోని తరగుతుల ద్వారా పట్టభద్రుడవూ కావు" అని ఆయనను ఆధారాలడిగారు. వెంటనే వారు ఆయనే "గొప్పగా వాదించువాడని" అని అనుకొన్నారు. వారియొక్క అవివేకమును ఆయన బహిరంగం చేశాడు.

### ఉపమానములోని పాఠములు

ఈ సందర్భములో యేసు మూడు ఉపమానములను బోధించాడు. ఉపమానరీతిగా ఎందుకు బోధించాడో అని మరియు వాటియందు ఆయన అర్థము ఏమని యేసును

అపొస్తలులు అడిగారు (మత్తయి 13:10, 36). ప్రారంభమునుండి ఆయనను వెంబడించే అనుచరులు ఈ విధానము వలన సాధారణంగా తొలగిపోతారని ఆయన చెప్పాడు. ఉపమానములనేవి “పిల్లల కథలు” కాదు. నిన్ను నీవు ఒప్పించుకొనుటకు నిజాయితీగా అవి నడిపిస్తాయి.

మారుమనస్సు అంటే ఏమిటో ఉదహరించుచు, మొదట ఇద్దరు కుమారులను గూర్చిన ఉపమానమును యేసు చెప్పాడు (మత్తయి 21:28–32). ఒక కుమారుడు తన తండ్రికి లోబడుటకు తిరస్కరించాడు మరియు తర్వాత మారుమనస్సు పొందాడు మరియు లోబడినాడు, అయితే మరొక కుమారుడు తన తండ్రికి లోబడతానని చెప్పాడు, కాని తర్వాత లోబడలేదు. ప్రజల అధికారులు (లేదా సుంకము వసూలు అధికారులు) మరియు వేశ్యలు దేవుని రాజ్యంలో ప్రవేశించుదురు కాని కొంతమంది “మత గుంపు” మాత్రము ప్రవేశించలేరు. సుంకరులు మరియు వేశ్యలు యేసుని సిలువ వేయలేదు. ఇది ఇశ్రాయేలు అను దేవుని యొక్క ప్రజలవలన జరిగినది. యెరూషలేము దేవుని యొక్క పట్టణం. యెరూషలేములో దేవుని మందిరముంది, కాని పట్టణపు గోడలకి అవతల యేసు సిలువ వేయబడబోవుచున్నాడు. మతనాయకులు ఎంత దుర్మార్గులో, గ్రుడ్డివారో, గర్వం మరియు ప్రతీకారముగలవారో దీనిని చూస్తే భయం కలుగుతుంది.

తరువాత, దుర్మార్గులైన కౌలుదారులు తమకు కౌలుకిచ్చిన భూమి యజమానుని కుమారుని హత్య చేసిన దానిని గూర్చిన ఉపమానమును చెప్పాడు, తను ఎలాగు తిరస్కరించబడతాడో ఉదాహరణగా చెప్పాడు (మత్తయి 21:33–44; మార్కు 12:1–12; లూకా 20:9–19). ఇశ్రాయేలీయులు రక్షింపబడే బండను గూర్చి ఆయన మాట్లాడాడు, కాని అది బయట పారవేయబడింది. వారిని గూర్చి మరియు ఆయనను గూర్చి మాట్లాడుచున్నాడని యూదుల అధికారులు తెలుసుకొన్నారు.

తన ఆహ్వానమును కొందరు ఎలా కోల్పోతారో తెలుపుతూ వివాహ విందు భోజనమును గూర్చి ఆయన ఒక ఉపమానము చెప్పాడు (మత్తయి 22:2–14; లూకా 14:16–24). బంధువులు మరియు స్నేహితులు ఆయన ఆహ్వానమును తిరస్కరించడమే కాక వారు ఆ సందర్భమును హత్యాస్థలంగా ఉపయోగించారు. గనుక తన కుమారునికి వివాహము చేయుచున్న రాజు మిక్కిలి కోపముగలవాడై మరియు, “రాజమార్గములకు పోయి మీకు కనబడువారందరిని పెండ్లి విందుకు పిలువుడని తన దాసులతో” చెప్పెను (మత్తయి 22:9). అవకాశము ఇవ్వబడినవారు వారే బయటకు వెళ్ళిపోగా, సామాన్యులు ఆహ్వానింపబడినారు. సామాన్య ప్రజలు సంతోషముగా యేసుని వినడములో ఆశ్చర్యము లేదు (మార్కు 12:37).

## వాదనలు ప్రారంభం

వెంటనే పరిసయ్యులు మరియు హేరోదీయులు,[1] కలసివచ్చి యేసును అతని మాటలలోనే చిక్కులో పడవేయాలనుకొన్నారు. పరిసయ్యులు హేరోదీయులను అసహ్యించుకొంటారు మరియు వారే దేశద్రోహులని నమ్ముతారు – కాని యేసుని వారు

చాలా అసహ్యించుకొన్నారు. రెండు – గుంపులవారు కుయుక్తిగల ప్రశ్నలతో యేసును సంధించారు: "పన్ను చెల్లించుటను గూర్చి ఏమి?" అని ప్రశ్నించారు. యేసు, ఒక నాణెము పట్టుకొని, "కైసరునవి కైసరునకు, దేవునివి దేవునికి చెల్లించుడని" చెప్పాడు (మత్తయి 22:21). ఇది వారికి భయము కలిగించి వారిని నిశ్శబ్దపరచింది.

సద్దూకయ్యులు,[2] ఆయన యొద్దకు వచ్చినప్పుడు, వారి తెలివితక్కువతనాన్ని మాత్రమే ప్రదర్శించగలిగారు. యేసు వారితో సూటిగా మాట్లాడెను. యేసు, "లేఖనములు మీరు ఎరుగరు" మరియు "దేవుని శక్తినిగాని" ఎరుగరు (మత్తయి 22:29; మార్కు 12:24) అని చెప్పాడు.

పట్టువిడవని పరిసయ్యులు న్యాయవాదితో కలిసి తిరిగి ఆయన వద్దకు వచ్చారు, "గొప్ప ఆజ్ఞ ఏది?" అని అడిగిన వారే వీరు. యేసు, "మొదట దేవుని ప్రేమించడం" అని యేసు సమాధానం చెప్పాడు, మరియు యేసు రెండవ ఆజ్ఞ: "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను" అను దానిని కూడా వారితో చెప్పాడు. ఆయన సమాధానము న్యాయవాదిని మౌనంగాచేసింది. (మత్తయి 22:34–40; మార్కు 12:28–34 చూడు.)

నిజముగా మెస్సీయ ఎవరని అప్పుడు యేసు వారిని అడిగాడు. దానికి వారు బదులు ఏమి చెప్పలేదు. ఈ సమయములో, వాదనలు ముగించబడినవి. (మత్తయి 22:41–46; మార్కు 12:35–37; లూకా 20:41–44.)

## సూచింపబడిన ప్రసంగం

వీటన్నిటిని అనుసరించి, లేఖనములనుండి పిడుగులాంటి తీవ్రమైన పాఠమును యేసు బోధించాడు (మత్తయి 23). ఆయన యూదుల అధికారులను "సర్పములు" మరియు "గ్రుడ్డివారిని నడిపించేవారుగా" పిలిచాడు. యేసు ఏడు శాపములను ఉచ్చరించి, "కపటంగల" వారని వారికి ముద్రవేసాడు. "పాతాళమును ఎలా తప్పించుకొందురు?" అని వారిని అడిగాడు. అప్పుడు ఆయన, "యెరూషలేమా, యెరూషలేమా ... ! నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి" అని దుఃఖించాడు (మత్తయి 23:37; లూకా 13:34 చూడు).

## ప్రవచనము మరియు ఉపదేశించుట

వారు దేవాలయమునుండి వెళ్ళియుండగా, ఆయన శిష్యులు యేసును దేవాలయము పడిపోవుటను గూర్చి మూడు ప్రశ్నలడిగారు: "ఇవి ఎప్పుడు జరుగును?"; "నీ రాకకు సూచనలేవి?"; "యుగాంతము ఎప్పుడు?" మత్తయి 24, మార్కు 13, మరియు లూకా 21లలో ఈ ప్రశ్నలను గూర్చి యేసు మాట్లాడినాడు. మరొక మాటలో, ఆయన ఇంకా బోధిస్తున్నాడు.

ఇక్కడ మనము, తనకు కలిగినదంతా దేవునికిచ్చిన "రెండు కాసులు వేసిన విధవరాలును" గూర్చి చదువుతాము (మార్కు 12:41–44; లూకా 21:1–4).

ఈ కపటముగల జనము మధ్యకు, అన్నివేళలలో నిజముగా దేవునికి ఇవ్వడములో వాస్తవమేదో గుర్తు చేయుటకు దేవుడు ఈ విధేయురాలైన విధవరాలిని పంపించాడు! ఎలాంటి దేవుడండి!

సమస్యలు ముందున్నాయి! జనసమూహం మరియు విమర్శకులతోపాటు, యేసు తన శిష్యులకు మరొక మూడు లోతైన భావంగల ఉపమానములు బోధించాడు: పదిమంది కన్యకలను గూర్చిన ఒక ఉపమానము; సిద్ధపాటును గూర్చినది; తలాంతులను గూర్చిన ఉపమానము, బాధ్యతను నొక్కిచెప్పుటకు; మరియు గొర్రెలు మరియు మేకలను గూర్చిన ఒక ఉపమానము, తీర్పును గూర్చి చిత్రిస్తూ (మత్తయి 25) చెప్పాడు. ఆ దినమున యేసు ప్రసంగించినట్టు దేవుని సేవకుడు ఎవరూ ప్రసంగించలేదు, కాని ఆయన బోధ విననొల్లని చెవిటివారి చెవుల్లో పడింది.

ఎలాంటి దినము!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచనలు

[1]బహుశా యేసు దినాలలోని పలుకుబడి గల యూదుల మత నాయకులలో, పరిసయ్యులు స్వనీతిపరులును మరియు లీగలిస్టులుగా ఉన్నారు. హేరోదియులు, పాలస్తీనాలోని హేరోదు కుటుంబికులు అధికారమును బలపరచు రాజకీయ గుంపుగా ఉంది. [2]సద్దూకయ్యులు సుఖభోగముతో ఉన్న ధనికులు, వారిలో అనేకులు యాజకులుగా ఉన్నారు. వారి అధికారమును యేసు బెదిరించినందున ఆయనను ద్వేషించారు.